
అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం 5


WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక - 234 సోమవారం 8 డిసెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -6 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# రాష్ట్రాన్ని గ్రోత్ ఇంజిన్‌గా మారుస్తాం



- స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మూల సిద్ధాంతం
- ఇప్పటివరకు ఒక లెక్క..తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరోలెక్క
- ప్రజాపాలనకు రెండేండ్లు ప్రజలకు శుభాకాంక్షలు
- ఆశీర్వదించిన ప్రజలకు ధన్యవాదాలు

: సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,(జర్నలిస్ట్ వార్త)**
తెలంగాణను భారతదేశానికే గ్రోత్ ఇంజిన్‌గా మారుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మూల సిద్ధాంతాలుగా ముందుకెళ్తున్నట్టు స్పష్టం చేశారు. జాతి కోసం, జనహితం కోసం గొప్ప కలలు కనాలంటే ధైర్యముండాలనీ, గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సరిగ్గా రెండేండ్ల క్రితం తనకు ఆ ధైర్యం ఇచ్చి, తమ ఓటుతో మిగతా 2లో...

## త్వరలోనే విశాఖలో
# ఆధునిక సైక్లింగ్ ట్రాక్ లు

విశాఖలో ఫుట్‌పాత్‌లు, పచ్చదనంపై ఓ సంస్థ ప్రశంసలు

బెంగళూరుతో పోలుస్తూ వైజాగ్‌ను కొనియాడిన సంస్థ

నగరంలో సైక్లింగ్ లేన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

ట్వీట్‌కు సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు



**అమరావతిడిసెంబర్ 7(జర్నలిస్ట్ వార్త)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నం నగర అభివృద్ధిపై కీలక ప్రకటన చేశారు. నగరంలో త్వరలోనే ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. 'సివిక్ అపోజిషన్ ఆఫ్ ఇండియా' అనే సంస్థ ఎక్స్ వేదికగా చేసిన ఓ పోస్టుకు బదులిస్తూ సీఎం ఈ హామీ ఇచ్చారు.విశాఖ నగరంలో పాదచారులకు అనువుగా ఉన్న ఫుట్‌పాత్‌లు, ఆహ్లాదాన్ని పంచే పచ్చదనాన్ని ఆ సంస్థ ప్రశంసించింది. ఈ విషయంలో బెంగళూరు మిగతా 2లో...



## శాసనసభలో తీవ్రమైన లోపాలు

### స్పీకర్‌కు హరీశ్ రావు ఘాటు లేఖ...


ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై ఫైర్

**డిసెంబర్ 7(జర్నలిస్ట్ వార్త)**
తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావు ఘాటు లేఖ రాశారు. గడిచిన రెండేళ్లుగా శాసనసభలో తీవ్రమైన లోపాలు జరుగుతున్నాయని,మిగతా 2లో...

## మెస్సీతో రేవంత్ రెడ్డి టీం ఫుట్‌బాల్ మ్యాచ్...

డిసెంబర్ 13న లియోనెల్ మెస్సీ మ్యాచ్ ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష





## రూ.610 కోట్ల రిఫండ్ లు

- ఇండిగో సంక్షోభంపై రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం
- ప్రయాణికులకు రూ. 610 కోట్లు వాపస్ చేసిన ఇండిగో
- విమాన టికెట్ల ధరలపై పరిమితులు విధిస్తూ ఉత్తర్వులు
- రీషెడ్యూలింగ్ విమానాలకు అదనపు ఛార్జీలు రద్దు
- క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్న విమాన సేవలు

## మార్కెట్ యార్డులు బలోపేతం

ఏఎంసీ చైర్మన్ల నిర్ణయం

సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా హరిబాబు ఎన్నిక




**అమరావతి/డిసెంబర్ 7(జర్నలిస్ట్ వార్త)**
రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డుల వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి సంయుక్త కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఏఎంసీ చైర్మన్లు ఏకగ్రీవంగా నిర్ణయించారు. మిగతా 2లో...

# నాగరికతకు ఆత్మ భగవద్గీత

## ఉడుపి క్షేత్రాన్ని సందర్శించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- భారతదేశ ఆధ్యాత్మిక శక్తి కేంద్రం ఉడుపి అని అభివర్ణించిన వైనం
- బృహత్ గీతోత్సవంలో భగవద్గీత సందేశాన్ని స్మరించుకున్న పవన్
- శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలోని కార్యక్రమాలపై ప్రశంసలు

**ఉడుపిడిసెంబర్ 7(జర్నలిస్ట్ వార్త)**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఉడుపిని సందర్శించారు. ఈ పవిత్ర భూమి భారతదేశపు ఆధ్యాత్మిక శక్తి కేంద్రమని ఆయన అభివర్ణించారు. శ్రీకృష్ణుడు నిత్యం కొలువై ఉండే ఈ నేలపై అడుగుపెట్టడం తన అదృష్టమని పేర్కొన్నారుమిగతా 2లో...







# ప్రవాసాంధ్రులు ఏపీ అభివృద్ధికి కొండంత బలం

## డాలస్ ప్రవాసాంధ్రుల భేటీలో లోకేశ్

- ఆంధ్రులు గర్వపడేలా అభివృద్ధి
- ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ.. ఇదే మా నినాదం
- మీరు ఎన్‌ఆర్‌ఐలు కాదు.. ఎంఆర్‌ఐలు
- అమెరికాకు వచ్చి దశాబ్దాలు గడిచినా మీ మనసు ఎప్పుడూ ఏపీవైపే

**అమరావతి, డిసెంబర్ 7(జర్నలిస్ట్ వార్త)**
ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరమని మంత్రి లోకేశ్ అన్నారు. 'గుజరాత్, ఒడిసాలో ఒకే ప్రభుత్వం ఉండడం వల్ల అభివృద్ధి జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు కాదు.. పది కాదు.. పదిహేనేళ్లు టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి అధికారంలో ఉండడం ఖాయం. ఆంధ్రులు గర్వపడే విధంగా అభివృద్ధిలో ముందుకెళ్తాం. విడాకులు ఉండవు.. మిస్‌ఫైర్‌లు ఉండవు.. క్రాస్ ఫైర్‌లు ఉండవు' అని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.మిగతా 2లో...






# నాగరికతకు ఆత్మ భగవద్గీత

(మొదటి పేజి తరువాయి)

. బృహత్ గీతోత్సవం శుభ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు కోరుకోవడానికి ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "శ్రీకృష్ణుడు కొలువైన, ముఖ్యప్రాణ హనుమంతుడు శాశ్వత సంరక్షకుడిగా నిలిచిన, జగద్గురు మధ్వాచార్యులు తన జ్ఞానంతో ఎందరినో చైతన్యపరిచిన పవిత్ర భూమి ఉడిపి. మన నాగరికతకు ఆత్మలాంటి భగవద్గీత సందేశాన్ని జరుపుకునేందుకు భక్తులతో కలవడం ఆనందంగా ఉంది" అని తెలిపారు.

శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ దార్శనిక మార్గదర్శకత్వంలో ఈ పవిత్ర భూమి చారిత్రక ఆధ్యాత్మిక ఉద్యమాలకు సాక్షిగా నిలుస్తోందని పవన్ ప్రశంసించారు. కోటి భగవద్గీత చేతిరాత ప్రాజెక్టు నుంచి లక్ష కంఠ పారాయణం వరకు చేపట్టిన కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు. భగవద్గీత సందేశం మన చర్యలకు మార్గనిర్దేశం చేసి, సమాజాన్ని బలోపేతం చేసి, జాతీయ స్ఫూర్తిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం జై శ్రీ కృష్ణ, జై హనుమాన్, జై హింద్ అంటూ తన సందేశాన్ని ముగించారు.

# త్వరలోనే విశాఖలో ఆధునిక సైక్లింగ్ ట్రాక్ లు

(మొదటి పేజి తరువాయి)

కంటే విశాఖ ఎంతో మెరుగ్గా ఉందని పేర్కొంది. సరైన వసతులు కల్పిస్తే దేశంలో తదుపరి ఐటీ హబ్‌గా ఎదిగే సత్తా విశాఖకు ఉందని అభిప్రాయపడింది. ఇదే స్ఫూర్తితో నగరంలో సైక్లింగ్ లేన్లను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను ట్యాగ్ చేస్తూ కోరింది. ఈ ట్వీట్‌పై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. "విశాఖలో నడకకు అనువైన ఫుట్‌పాత్‌లు, పెరిగిన పచ్చదనం నగరవాసులకు, పర్యాటకులకు మంచి అనుభూతిని పంచుతున్నందుకు సంతోషంగా ఉంది. నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కట్టుబడి ఉన్నాం. ఈ దిశగా త్వరలోనే సైక్లింగ్ ట్రాక్‌లను కూడా ప్రారంభిస్తాం" అని ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు.

# శాసనసభలో తీవ్రమైన లోపాలు

(మొదటి పేజి తరువాయి)

ఇది శాసనసభ రాజ్యాంగబద్ధమైన విశ్వసనీయతను దెబ్బతీస్తోందని ఆయన ఆరోపించారు. స్పీకర్‌గా ప్రసాద్ కుమార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ లేఖను విడుదల చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో జరుగుతున్న తీవ్ర జాప్యంపై హరీశ్ రావు తన లేఖలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 10 మంది ఎమ్మెల్యేలపై తాము పిటిషన్లు దాఖలు చేసినా, వాటిపై నిర్ణయం తీసుకోకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(2)ను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు చేసిన తీవ్ర హెచ్చరికలను కూడా ఆయన గుర్తుచేశారు. "ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్" అన్న చందంగా ఎమ్మెల్యేల పదవీకాలం ముగిశాక తీర్పు ఇస్తే ప్రయోజనం ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించారు. గడిచిన రెండేళ్లుగా సభా కమిటీలను ఏర్పాటు చేయకపోవడం, డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం వల్ల ప్రివిలేజ్ కమిటీ వంటివి పనిచేయడం లేదని హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ పనిదినాలు గణనీయంగా తగ్గిపోయాయని, ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులకు సరైన అవకాశం ఇవ్వడం లేదని, అన్‌స్టార్డ్ ప్రశ్నలకు సకాలంలో సమాధానాలు రావడం లేదని పేర్కొన్నారు. ఈ లోపాలను సరిదిద్దేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ హరీశ్ రావు సూచనలు చేశారు. ఏడాదికి కనీసం 30 రోజులు సభను నిర్వహించాలని, సభా కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని, డిప్యూటీ స్పీకర్ ఎన్నికను పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్లపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ లేఖ ప్రతిని శాసనసభా వ్యవహారాల మంత్రికి కూడా పంపిన హరీశ్ రావు, సభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

# మార్కెట్ యార్డులు బలోపేతం

(మొదటి పేజి తరువాయి)

ఆదివారం మంగళగిరిలోని ఆర్‌ఆర్‌ఆర్ కన్వెన్షన్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఏఎంసీ చైర్మన్ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. తొలుత దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ల సంఘం రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నంద్యా ల యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఉపాధ్యక్షులుగా కె. సుజాత రామచంద్రరాజు(భీమవరం), వై. రమాదేవి(కనిగిరి), కోగంటి బాబు(కంచికచర్ల), జి. మునిరాజు(కుప్పం), ఎం. మంగతల్లి(పాడేరు), ప్రధాన కార్యదర్శులుగా జి. అమరనాథ్ యాదవ్(పులివెందుల), కె. ప్రవీణ్‌కుమార్ (ఉయ్యూరు), కోశాధికారిగా జి. వెంకట రమణ(నర్సీపట్నం), పలువురు అధికార ప్రతినిధులను, జిల్లా కోఆర్డినేటర్లను ఎన్నుకున్నారు. మార్కెట్ కమిటీల అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. జగన్ పాలనలో తెచ్చిన విధానాన్ని రద్దు చేసి, గతంలో మాదిరిగా యార్డు చైర్మన్లకు చెక్‌పవర్ కల్పించాలని, యార్డులను ఏ,బీ,సీ,డీ గ్రేడ్‌లుగా వర్గీకరించినట్లే.. చైర్మన్లను కూడా గ్రేడ్‌ల వారీగా తగిన సౌకర్యాలు, ఆర్థిక భరోసా, స్వయంప్రతిపత్తి కల్పించాలని.. పలు తీర్మానాలు చేశారు. సీఎం చంద్రబాబు నిర్దేశించిన 'పంచసూత్రాల' పథకం వ్యవసాయ రంగం లో విప్లవాత్మక మార్పులకు దోహదపడుతుందని చైర్మన్లు అభిప్రాయపడ్డారు.

# పక్కాగా ఓటరు జాబితాల మ్యాపింగ్

## బీఎల్‌ఓలకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ ఆదేశం

**అనంతగిరి డిసెంబర్ 7(జర్నలిస్ట్ వార్త)** రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్‌యాదవ్ ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో పర్యటించారు. కొత్తూరు పంచాయతీ శివలింగపురం గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో 280, 281 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అంతకుముందు బీఎల్‌వోల విధులు, పనితీరును పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల మ్యాపింగ్‌ను ఏ విధంగా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. 2026 ప్రత్యేక ఓటరు ముసాయిదా సవరణలో భాగంగా పాత ఓటరు జాబితాలతో సరిపోల్చి కచ్చితమైన జాబితాలను మ్యాపింగ్ చేయాలని బీఎల్‌వోలను ఆదేశించారు. 280, 281 పోలింగ్ కేంద్రాల పరిధిలో 60 శాతం మ్యాపింగ్ పూర్తికావడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాజకీయ పార్టీలకు చెందిన బూత్ ఏజెంట్లు, స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడారు.



# ప్రవాసాంధ్రులు ఏపీ అభివృద్ధికి కొండంత బలం

(మొదటి పేజి తరువాయి)

అమెరికాలో పర్యటిస్తున్న ఆయన ఆదివారం డాలస్‌లోని కర్టిస్ కల్ వెల్ సెంటర్‌లో నిర్వహించిన ప్రవాసాంధ్రుల సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా శ్రీహరిహర పీఠం వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ఉన్నాయని.. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఉందని తెలిపారు. 'ఈరోజు స్పీడ్‌కు ఏపీ బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది. అన్ని రంగాల్లో వేగంగా ముందుకెళ్తోంది. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ.. ఇదే మా నినాదం. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే లక్ష్యం. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి, యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో మేం తిరగని దేశాలు లేవు. 17 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురాగలిగాం. తద్వారా 16లక్షల మందికి ఉపాధి కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. అవన్నీ వచ్చే 3 నెలల్లో గ్రౌండ్ చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటోంది' అని వివరించారు. ఇంకా ఏమన్నారంటే.. చంద్రబాబు ఐటీని పరిచయం చేశాక హైదరాబాద్ రూపుమారిపోయింది. ఈరోజు బెంగళూరుకు పోటీ ఇస్తోంది. గతంలో ఐటీ.. ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీ. చంద్రబాబు ముందుచూపు ఉన్న నాయకుడు. తెలుగుజాతికి అది అదృష్టం. ఏ దేశానికి వెళ్లినా.. ఏ కంపెనీకి వెళ్లినా సాదర స్వాగతం పలుకుతున్నారంటే కారణం చంద్రబాబు. కార్యకర్తలే టీడీపీ బలం. వారి త్యాగాలను గుర్తు పెట్టుకుంటాం. మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య.. స్థానిక ఎన్నికల్లో పుంగనూరులో మీసాలు మెలేసి, తొడగొట్టిన అంజిరెడ్డి తాత నాకు స్ఫూర్తి. రక్తం కారుతున్నా చివరి ఓటు వేసే వరకు బూత్‌లో నిలబడిన మంజులారెడ్డికే లోకేశ్ అండ. జై తెలుగుదేశం అన్నందుకు విజయవాడలో గాంధీ కంటిచూపు పోగొట్టుకున్నారు. అధికార గర్వంతో వై నాట్ 175 అన్నారు. ప్రజలు వై నాట్ 11 అన్నారు. చివరకు ఆ పార్టీని భూస్థాపితం చేశారు. అందరూ మిమ్మల్ని ఎన్‌ఆర్‌ఐలు అంటారు. కానీ మీరు ఎంఆర్‌ఐలు.. మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీరు అమెరికాకు వచ్చి దశాబ్దాలు గడిచినా మీ మనసు ఎప్పుడూ ఏపీ వైపే చూస్తుంది. మీ ఊరి వైపు ఉంటుంది. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినప్పుడు పెద్దఎత్తున బయటకు వచ్చారు. సొంత రాష్ట్రంపై ప్రేమ ఉంది కాబట్టే.. ఎన్నికలకు 6నెలలు, ఏడాది ముందు వచ్చి ఏ పదవీ.. డబ్బు ఆశించకుండా మాకు అండగా నిలిచారు. అందుకే ఎప్పుడూ లేని విధంగా 94 శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుంది. రాబోయే రోజుల్లో ఈ రికార్డులు తిరగరాస్తాం. రెడ్‌బుక్ తన పని తాను చేసుకుంటూపోతోంది. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. మేం ఎలాంటి కక్ష సాధింపులకూ పాల్పడడం లేదు. నా తల్లిని అవమానించిన వారిని వదిలిపెట్టను. మీ తల్లిని అవమానించినా వదిలిపెట్టను. అయితే వారు అవమానించారని మనం అవమానించకూడదు. స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయం. సమావేశానికి హాజరైన టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలకు లోకేశ్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తాను అమెరికాలో నాలుగేళ్లు అండర్ గ్రాడ్యుయేషన్ చేశానని, రెండేళ్లు వాషింగ్టన్ డీసీలో ప్రపంచ బ్యాంకులో పనిచేశానని తెలిపారు. స్టాన్‌ఫోర్డ్‌లో ఎంబీఏ చేశానని.. సుమారు 9ఏళ్లు ఇక్కడ ఉన్నానని, కానీ ఎన్నడూ లేని విధంగా ఈసారి డాలస్‌లో అడుగుపెట్టిన దగ్గర నుంచీ ఈ కార్యక్రమం వరకు తనకు ఘనస్వాగతం పలకడం మరచిపోలేనని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని చూస్తుంటే యువగళం నాటి రోజులు గుర్తుకు వస్తున్నాయన్నారు. ఈ సమావేశాన్ని చూసిన తర్వాత టీమ్ 11కి నిద్రపట్టదని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో రాష్ట్రప్రభుత్వ ప్రవాసాంధ్ర వ్యవహారాల సలహాదారు, ఏపీఎన్‌ఆర్‌టీ సొసైటీ అధ్యక్షుడు వేమూరి రవికుమార్, ఎన్‌ఆర్‌ఐ టీడీపీ యూఎస్‌ఏ కో-ఆర్డినేటర్ కోమటి జయరాం, టెక్సాస్‌లోని గార్లాండ్ నగర మేయర్ డైలాన్ హెడ్రిక్ తదితరులు పాల్గొన్నారు. అమెరికాలో ఉన్న అందరూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. చదువుకుని మంచి ఉద్యోగాల కోసం ఇంత దూరం వచ్చారు. ఒక్కో కుటుంబానికి దేవుడు ఒక్కో పరీక్ష పెడతాడు. చిన్న ఎదురుదెబ్బ తగిలిందని బాధపడడం, ఆత్మహత్యలకు పాల్పడడం సరైన మార్గం కాదు. మన తల్లిదండ్రులు ఎంతో కష్టపడ్డారు. వారి గురించి కూడా ఆలోచించాలి. మీరు కేవలం జాబ్ సీకర్స్‌గా కాకుండా జాబ్ క్రియేటర్స్‌గా తయారుకావాలి. 2019లో నేను మంగళగిరిలో పోటీ చేసి ఓడిపోయాను. కానీ అధైర్యపడలేదు. కసితో పనిచేసి 91 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించాను. 1960 నుంచి పెద్ద ఎత్తున తెలుగువారు అమెరికాకు వచ్చారు. అద్భుతంగా రాణించారు. మన గౌరవాన్ని పెంచారు. ఇప్పుడు ఆ బాధ్యత మన భుజాలపై ఉంది. ప్రతిపక్షంలో ఉండగా మాకు అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారు. విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టమొచ్చినా ఏపీఎన్‌ఆర్‌టీ మీకు అండగా నిలుస్తుంది.

# రాష్ట్రాన్ని గ్రోత్ ఇంజిన్‌గా మారుస్తాం

(మొదటి పేజి తరువాయి)

గెలుపించి, నిండు మనస్సుతో ఆశీర్వదించిన తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రెండేండ్లలో తెలంగాణను అన్ని రాష్ట్రాల్లో శిఖరాగ్రాన నిలిపేందుకు అనునిత్యం శ్రమిస్తున్నట్టు పేర్కొన్నారు. "గత పాలన శిథిలాల కింద కొనఊపిరితో ఉన్న నవతరానికి కొలువుల జాతరతో కొత్త ఊపిరి పోశాం. రుణభారంతో వెన్ను విరిగిన రైతుకు దన్నుగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిపాం. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థిక మద్దతిచ్చి అదానీ, అంబానీల లెక్క వ్యాపారర ంగంలో నిలిపాం. బలహీనవర్గాల వందేండ్ల ఆకాంక్షలను కులగణనతో కొత్త మలుపులు తిప్పాం. వర్గీకరణతో మాదిగ సోదరుల ఉద్యమానికి నిజమైన సార్థకతను ఇచ్చాం. చదువొక్కటే బతుకు తెరువుకు బ్రహ్మాస్త్రం అని నమ్మి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణ యజ్ఞానికి పునాదులు వేశాం. స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టాం. "జయ జయహే తెలంగాణ" అన్న ప్రజాకవి అందెశ్రీ గేయానికి, జన ఆకాంక్షల మేరకు అధికారిక గుర్తింపు ఇచ్చాం. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డలకు ఉచిత బస్సు పథకం, రూ.500కే గ్యాస్, సన్న ధాన్యానికి రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే గొప్ప పథకాలన్నీ ఈ రెండేళ్ల సంక్షేమ చరిత్రకు సాక్ష్యాలు%ౌ%.." అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నేటి అవసరాలు తీర్చి, పేదల సంక్షేమం కూర్చి ఇదే అద్భుతమని తాము సరిపెట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారత ప్రయాణం వందేండ్ల మైలురాయికి చేరే సందర్భం 2047 నాటికి మన తెలంగాణ ఎలా ఉండాలి? ఎక్కడ ఉండాలనే విషయమై లోతైన మథనంతో మార్గదర్శక పత్రం సిద్ధం చేసినట్టు వెల్లడించారు. గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు తాము ప్రాణం పోసినట్టు ఆయన వెల్లడించారు. ప్రపంచ వేదికపై తెలంగాణ రైజింగ్ రీ సౌండ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఇప్పటి వరకు ఒక లెక్క "తెలంగాణ గ్లోబల్ సమ్మిట్" తర్వాత మరో లెక్క అని పేర్కొన్నారు. నిన్న, నేడు, రేపు..ఎప్పుడైనా ప్రజల ఆశీర్వాదమే తన ఆయుధమనీ, వారి ప్రేమాభిమానాలే తనకు సర్వమనీ, వారి సహకారమే తనకు సమస్తమని తెలిపారు. తెలంగాణ తనకు తోడుగా ఉన్నంత వరకు, తన గొంతులో ఊపిరి ఉన్నంత వరకు తెలంగాణ రైజింగ్‌కు తిరుగు లేదని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన రెండేళ్ల విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మెస్సీతో రేవంత్ రెడ్డి టీంఫుట్‌బాల్ మ్యాచ్...

## డిసెంబర్ 13న : ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష

**హైదరాబాద్ డిసెంబర్ 7(జర్నలిస్ట్ వార్త)**

ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని జట్ల మధ్య జరగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ ఏర్పాట్లపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి డి. శ్రీధర్ బాబు ఆదివారం సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 13న జరగనున్న ఈ మ్యాచ్ కోసం చేస్తున్న సన్నాహాలను తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తదితర ఉన్నతాధికారులు మంత్రులకు వివరించారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, వేలాది మంది అభిమానులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, భద్రత, సౌకర్యం దృష్ట్యా అందరూ ముందుగానే వచ్చి తమ సీట్లలో కూర్చోవాలని సూచించారు. మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామని, ఆయనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర వీఐపీల రాకపోకల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు భద్రతా ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు.

'తెలంగాణ రైజింగ్' వేడుకల్లో భాగంగా ఈ మ్యాచ్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి మెస్సీ స్వయంగా ఆసక్తి చూపారని భట్టి పేర్కొన్నారు. ఈ మ్యాచ్‌తో పాటు 'తెలంగాణ రైజింగ్' కార్యక్రమానికి మెస్సీని గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. క్రీడలు, పర్యాటకం, పెట్టుబడుల ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు.

ఈ మ్యాచ్ కేవలం స్నేహపూర్వకమైనదే కాదని, ఒక సామాజిక లక్ష్యం కోసం మెస్సీ ఇక్కడికి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'రేవంత్ రెడ్డి 9 వర్సెస్ లియోనెల్ మెస్సీ 10' పేరుతో జరిగే ఈ మ్యాచ్‌లో సీఎం జెర్సీ నంబర్ 9 ధరించనుండగా, మెస్సీ తన ఫేమస్ జెర్సీ నంబర్ 10తో బరిలోకి దిగనున్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన కొంతమంది విద్యార్థులకు సీఎం జట్టులో ఆడే అవకాశం కల్పించనున్నారు.

# రూ.610 కోట్ల రిఫండ్ లు

**ఇండిగో సంక్షోభంపై రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం**

**ప్రయాణికులకు రూ. 610 కోట్లు వాపస్ చేసిన ఇండిగో**

**విమాన టికెట్ల ధరలపై పరిమితులు విధిస్తూ ఉత్తర్వులు**

**రీషెడ్యూలింగ్ విమానాలకు అదనపు ఛార్జీలు రద్దు**

**క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్న విమాన సేవలు**



**ఢిల్లీ/డిసెంబర్ 7(జర్నలిస్ట్ వార్త)**

విమానయాన సంస్థ ఇండిగో ఎదుర్కొంటున్న కార్యకలాపాల సంక్షోభంపై కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కఠినంగా వ్యవహరించింది. రద్దయిన లేదా తీవ్రంగా ఆలస్యమైన విమానాలకు సంబంధించి ప్రయాణికులకు చెల్లించాల్సిన రిఫండ్‌లను ఆదివారం రాత్రి 8 గంటలలోపు పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించిన సంగతి తెలిసిందే. ఈ ఆదేశాల మేరకు ఇండిగో ఇప్పటివరకు సుమారు రూ. 610 కోట్లను ప్రయాణికులకు రిఫండ్ చేసినట్లు మంత్రిత్వ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.

విమానాల రద్దు కారణంగా తమ ప్రయాణాలను రీషెడ్యూల్ చేసుకునే వారి నుంచి ఎలాంటి అదనపు రుసుములు వసూలు చేయరాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రయాణికులకు తక్షణమే సహాయం అందించేందుకు, రిఫండ్, రీబుకింగ్ సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించేందుకు ప్రత్యేక సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది.

ప్రభుత్వ జోక్యంతో ఇండిగో పనితీరు క్రమంగా మెరుగుపడుతోందని, విమానాల షెడ్యూల్స్ సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. శుక్రవారం 706 విమానాలు నడపగా, శనివారానికి ఆ సంఖ్య 1,565కు పెరిగింది. ఆదివారం చివరి నాటికి 1,650కి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇతర దేశీయ విమానయాన సంస్థల కార్యకలాపాలు సజావుగా పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయని తెలిపింది. ఇండిగో విమానాల రద్దుతో పెరిగిన డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని టికెట్ ధరలు అమాంతం పెరగడంతో, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ధరలపై పరిమితి విధించింది. ఈ చర్యతో ప్రభావిత మార్గాల్లో ఛార్జీలు అదుపులోకి వచ్చాయని పేర్కొంది. అదేవిధంగా, ప్రయాణికుల నుంచి వేరుపడిన లగేజీని 48 గంటల్లోగా గుర్తించి అందజేయాలని ఆదేశించగా, శనివారం నాటికి 3,000 బ్యాగులను ఇండిగో డెలివరీ చేసింది. ఢిల్లీ, ముంబై, బెంగళూరు సహా ప్రధాన విమానాశ్రయాల్లో పరిస్థితులు సాధారణంగా ఉన్నాయని, కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయని ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్లు ధృవీకరించారు.

ప్రభుత్వ వేగవంతమైన చర్యలతో దేశవ్యాప్తంగా విమానయాన కార్యకలాపాలు వేగంగా స్థిరపడుతున్నాయని, పూర్తిస్థాయిలో సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు పర్యవేక్షణ కొనసాగుతుందని మంత్రిత్వ శాఖ హామీ ఇచ్చింది.

# నమ్మిన జెండాను విడవలే

**మీకోసం నిర్విరామంగా పనిచేస్తా**

**10 ఏండ్లు గ్రామంలో అనేక ఓడిదుడుకులకు గురయ్యా.**

**టూత్ పేస్ట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి.**

**అంబం గ్రామ సర్పంచ్ అభ్యర్థి రెంజర్ల గంగారాం.**



**రుద్రూరు/డిసెంబర్7 (జర్నలిస్ట్ వార్త):** గ్రామ భవిష్యత్తు అభివృద్ధికై అంబం గ్రామ ప్రజలందరూ టూత్ పేస్ట్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రుద్రూర్ మండలంలోని అంబం గ్రామ అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రెంజర్ల గంగారం ఓటర్లను కోరారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని పలు వీధుల గుండా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా నన్ను ప్రజలందరూ ఆదరిస్తే ఆదర్శవంతమైన పాలనను గ్రామస్తులకు అందిస్తానని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలుగా గ్రామంలో అనేక ఒడిదుడుకులకు గురయ్యానని నమ్ముకున్న పార్టీని కాంగ్రెస్ పార్టీ జెండాను విడవకుండా గ్రామంలో అనేక మంది కార్యకర్తలను కడుపున పెట్టుకొని కాపాడుకున్నానని అన్నారు. తనకు అవకాశం ఇస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. గ్రామ ప్రజలందరూ తనపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి టూత్ పేస్ట్ గుర్తుపై ఓటు వేసి గ్రామ సర్పంచ్ గా గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వారు కోరారు. అటు గ్రామంలోని సర్పంచ్ అభ్యర్థుల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బలపరిచిన రేంజర్ల గంగారం కే అత్యధిక ఓట్ల మెజార్టీ వస్తుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఆశభావం వ్యక్తం చేస్తున్నారు. గెలుపు ధీమాతో మరింత ముందుకు కదులుతున్నారు.

# ట్రస్మ వైరా డివిజన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

## అధ్యక్ష, కార్యదర్శులుగా బి. కిరణ్, టి కె. ప్రసన్నన్

**వైరా/డిసెంబర్7(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం(ట్రస్మ) సర్వసభ్య సమావేశం నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్మ జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేటు పాఠశాలలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయి అన్నారు. ప్రాథమిక పాఠశాలల రెన్యువల్ గుర్తింపు కూడా 10 సంవత్సరాలకు పెంచాలన్నారు. ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్ , విద్యా శాఖ అధికారి , జిల్లా రవాణా శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశానికి



చింతకాని, బోనకల్, వైరా , కొణిజర్ల, తల్లాడ ఏన్కూరు మండలాలకు చెందిన ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైరా డివిజన్ ట్రస్మ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ట్రస్మా



డివిజన్ అధ్యక్షుడిగా నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన బోడేపూడి కిరణ్, ప్రధాన కార్యదర్శిగా తల్లాడ యూనివర్సల్ విద్యాలయానికి చెందిన టి కె. ప్రసన్నన్, ట్రెజరర్ గా జె.నరసింహారావు, జాయింట్ సెక్రటరీగా మారిమ్యాక్సురీలేట్ కరెస్పాండంట్ యమునా దాస్, గౌరవాధ్యక్షుడుగా పల్లిపాడు కు చెందిన ఎన్. మాధవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఏన్కూర్ సాయి విద్యానికేతన్ కు చెందిన ఇంద్రారెడ్డి, ఈసీ మెంబర్గా వీరపనేని మల్లికార్జునులను ఎన్నుకున్నారు. ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని నూతన సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ జిల్లా బాధ్యులు సంక్రాంతి రవికుమార్, కొట్టగిరి ప్రవీణ్,పోతినేని భూమేష్, ఠాగూర్ విద్యాలయం కరెస్పాండంట్ రవి, ఉమాశంకర్ ఉమా , మల్లెంపాటి రంజిత్ తో పాటు ఆరు మండలాల ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు హాజరయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి

**- గ్రామాల అభివృద్ధి కి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది.- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**





**రాయపర్తి/డిసెంబర్ 7(జర్నలిస్ట్ వార్త):**కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని,గ్రామాల అభివృద్ధి కి ప్రజా ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల యశస్వి ని రెడ్డి అన్నారు.స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని కోలన్ పల్లి,ఆరెగూడెం,కేశపురం, ఎర్రకుంట తండ,జింకురాం తండ,కొండూరు, గన్నారం, తెట్టేకుంట తండ,తిర్మలాయపల్లి,జేతురాం తండ,రాగన్న గూడెం,గణేష్ కుంట తండ,మహబూబ్ నగర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావొచ్చిందని రెండు



సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టీ అమలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని మహిళలు ఉచిత బస్ సౌకర్యం,మహిళలు కు వడ్డీలేని రుణాలు అందిస్తుందని అన్నారు.గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో దోచుకొని దాచుకోవడం తప్ప ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,సరికొండ కృష్ణారెడ్డి,కృష్ణమాచార్యులు,కుందూరు రాంబాబు రెడ్డి,కుందూరు రత్నాకర్ రెడ్డి,వివిధ గ్రామాల అభ్యర్థులు వంగాల ఎల్లమ్మ, రాజేశ్వరరావు, గుజే సుధాకర్,గుగులోత్ సునీత,జి సునీత,రాయిని యాకన్న, జనగం జ్యోత్స్న, బానోత్ నవీన్, వశపాక ఎల్లయ్య , గుగులోత్ స్వప్న, ఆకుల శోభ, మునావత్ రఘు, పెండ్లి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపెల్లి అనితకు జనసేన మద్దతు

**టూత్ పేస్ట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి**

**నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వీ**

**ధర్మసాగర్/డిసెంబర్ 7(జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మర్రిపెల్లి అనిత విజయ్ కుమార్‌కు జనసేనపార్టీ అధికారికంగా అండగా నిలిచింది. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడిన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వీ ఈ విషయాన్ని వెల్లడించారు.ప్రజాసేవ పట్ల నిబద్ధతతో



ముందుకొచ్చిన చదువుకున్న మహిళ, సామాన్య గృహిణి అనితను గెలిపించాలని గ్రామస్తులను కోరారు. సాధారణ ప్రజల సమస్యల కోసం పోరాడే పార్టీ జనసేన అని, ప్రజల మధ్యే పార్టీ బలం ఉందని అన్నారు. యువత ఆదరణతో పార్టీ విస్తృతమవుతోందని పృథ్వీ పేర్కొన్నారు.వార్డు సభ్యురాలిగా సేవలందించి ప్రజల విశ్వాసం పొందిన అనితను భారీ మెజారిటీతో సర్పంచ్ పదవికి ఎన్నించాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి విద్యావంతులైన నాయకత్వం అవసరమని, అలాంటి అభ్యర్థులను ప్రజలు ప్రోత్సహించాలని సూచించారు.

## ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ప్రచార ఖర్చును

# పకడ్బందీగా నమోదు చేయాలి...

**-ఎంపిడిఓ దీపిక.**




**బయ్యారం/డిసెంబర్ 7( జర్నలిస్ట్ వార్త):** పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ప్రచారంలో భాగంగా చేసే వ్యయం వివరాల నమోదు విషయమై రిజిస్టర్లు అభ్యర్థులు నిర్వహించాలని మండల ఎంపిడిఓ దీపిక అన్నారు.

బయ్యారం మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద అన్ని గ్రామాల సర్పంచ్,వార్డ్ మెంబర్లు గా పోటీ చేస్తున్న అభ్యర్థులు పాటించాల్సిన నియమాలపై అవగాహన సదస్సు ఎంపీడీవో ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థి 1.5 లక్షలు ఖర్చుచెయ్యాలని, వార్డు మెంబెర్ 30 వేలు ఖర్చు చెయ్యాలి.అదేవిధంగా బయ్యారం, కొత్తపేట గ్రామ పంచాయతీలు 5 వేల జనాభా మించి ఉండడం వల్ల సర్పంచ్ అభ్యర్థికి 2.5 లక్షలు,వార్డు మెంబెర్ 50 వేలు ఖర్చు చెయ్యాలని సూచించారు.ఖర్చుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేసి ఎంపిడిఓ కార్యాలయంలో డిస్టిక్ అబ్జార్వర్స్ సమక్షంలో మూడు సార్లు తీసుకురావాలన్నారు.ఈ నెల 8,10,12 తేదీలలో ఖర్చు వివరాలు తెలపలన్నారు.అభ్యర్థులు 12 తారీకు సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగించాలన్నారు.ఖర్చు వివరాలు సరిగ్గా తెలపనిచో అభ్యర్థులు రాబోయే ఐదు సంవత్సరాలలో ఎలాంటి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని సూచించారు.అభ్యర్థులు పెట్టె ఖర్చు గవర్నమెంట్ ఇచ్చిన రేటు చాట్ ప్రకారం ఉండాలని అభ్యర్థులకు చూచించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు,తహాశీల్దార్ నాగరాజు,సిఐ రవి కుమార్,ఎస్ఐ తిరుపతి, ఎక్స్పెండెచర్ టీమ్,ఎంపీఓ చంద్ర మోహన్,పోటీ చేయుచున్న అభ్యర్థులు వారి తరపు ఏజెంట్లు,రెవెన్యూ,పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి 6వ వార్డు అభివృద్ధి చేస్తా.

**-6వ వార్డు అభ్యర్థి తిరుమల స్వర్ణలత...**

**-మీ అమూల్యమైన ఓటు స్టూలు గుర్తుకే వేసి భారీ మెజార్టీతో గెలిపించండి.**



**బయ్యారం/డిసెంబర్ 7( జర్నలిస్ట్ వార్త ):** బయ్యారం మేజర్ గ్రామ పంచాయతిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 6వ వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న తిరుమల స్వర్ణలతకుమీ ఆమూల్యమైన ఓటు స్టూలు గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి పాటుపడగలరని తిరుమల స్వర్ణలత ప్రజలను కోరారు.గ్రామ పంచాయతీ 6వ వార్డు అభ్యర్థి స్వర్ణలత ఈ సందర్భంగా మాట్లాడుతు 6వ వార్డును మరింత అభివృద్ధి చేయడానికి వార్డు మెంబరుగా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు.డ్రైనేజీ వ్యవస్థతోపాటు,రోడ్లు, రోడ్ల పరిశుభ్రత,వీధిలైట్లు,అన్ని సౌకర్యాలతో పాటు వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.6 వార్డు అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి వార్డు మెంబర్ గా ఒకసారి అవకాశం ఇచ్చి విజయం సాధించే విధంగా సహకరించాలని కోరారు.తనకు సహకరిస్తున్న వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా గుగు లోత్ సతీష్




**రాయపర్తి/డిసెంబర్7(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండలం జేతురాం తండ యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు.యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా గుగులోత్ సతీష్,కమిటీ సభ్యులుగా వినీత్ కుమార్,గణేష్,రాజేందర్,శ్రీకాంత్,వికాస్,దేవేందర్,మహేష్,ప్రవీణ్,సతీష్,సాయి,శ్రీకాంత్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ స్వప్న విజయ్,గుగులోత్ రవి,నేతావత్ వీరు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# వైరా పోలీసుల ఆధ్వర్యంలో స్వేట్టర్ల అందచేత



**వైరా/డిసెంబర్7(జర్నలిస్ట్ వార్త):** చలి తీవ్రత అధికముగా ఉన్న నేపథ్యంలో వైరా మున్సిపాలిటీ లో పారిశుధ్య కార్మికులుగా (స్వీపర్లుగా) పనిచేస్తున్న 40 మందికి వైరా పోలీసుల ఆధ్వర్యంలో స్వేట్టర్లు అందచేసారు. ఈ సందర్భంగా వైరా పట్టణ ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూ ఒకవైపు చలికి గజ గజ వణుకుతూ ఉదయము సూర్యరష్మి వచ్చేంత వరకు సాధారణ ప్రజలు ఇంట్లో నుండి బయటకు అడుగు పెట్టె పరిస్థితి లేకపోయినా మున్సిపాలిటీ సిబ్బంది తెల్లవారు జామున 4 గం లకే లేచి పట్టణములోని రహదారులను శుభ్రపరుచుతు ఎటువంటి దుర్గ%శీ%దము వాసనలు లేకుండా రహదారులను అద్దాము లాగా ఉంచడములో ఈ పారిశుధ్య కార్మికుల పాత్ర అనిర్వచ నీయమని అందులో మహిళా కార్మికుల సేవలు అసమాన్యమని అందుకే వీరికి చలి తీవ్రత దృష్ట్యా నూలు స్వేట్టర్లు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎస్సై పవన్ మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వీరన్న , పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. తమ కష్టాన్ని గుర్తించి స్వేట్టర్లు అందించిన పట్టణ ఎస్ ఐ పుష్పాల రామారావు కు మున్సిపాలిటీ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.



# స్టూలు గుర్తుకు ఓటెద్దాం.

### ఉన్నత విద్యావంతుడిని గెలిపిద్దాం.

### -4వ వార్డు పోరులో నిలిచిన పోస్ట్ గ్రాడ్యుయేట్.



**బయ్యారం/డిసెంబర్ 7(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం గ్రామపంచాయతి పరిధిలో ఉన్నత చదువులు చదివి వార్డు పోరులో నేను సైతం అంటూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 4వ వార్డుకు పోటీ చేస్తున్న అభ్యర్థి రచ్చ చంద్రమౌళి.కేవలం పదవుల కోసం నేను పోటీ చేయడం లేదని, గ్రామ,వార్డు సమస్యల పరిష్కారమే తన ప్రధాన అజెండాగా,గ్రామపంచాయితి నుండి వార్డులకి వచ్చే నిధులలో ప్రతి రూపాయిని నిజాయతీగా,పక్కాగా ప్రజల అవసరాలకు ఖర్చు చేయించడమే తన ధ్యేయంగా, అవినీతికి తావులేకుండా,వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నానని.ఆధునిక ఆలోచనలతో,సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన నన్ను ఆదరించి 4వ వార్డు ఓటరు మహాశయులు తమ అమూల్యమైన ఓటును స్టూలు గుర్తుకు వేసి వార్డు సభ్యునిగా గెలిపించి,ప్రజా సేవ చేసే అవకాశం కల్పించాలని,4వ వార్డును అభివృద్ధి బాటలో నడిపిస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నానని రచ్చ చంద్రమౌళి అన్నారు.

# గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటేద్దాం.

### -గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిద్దాం.

### -పెద్దినేని శాంత(బేబీ)14వ వార్డు అభ్యర్థి.



**బయ్యారం/డిసెంబర్ 7( జర్నలిస్ట్ వార్త):** బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పెద్దినేని శాంత(బేబీ)14వ వార్డు అభ్యర్థిగా పోటీలో ఉన్నారు.ఆదివారం ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రజలతో మమేకమై అండగా ఉంటానని గ్రామ సమస్యలు పూర్తి అవగాహన ఉందని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని 14వ వార్డు మెంబెర్ గా పోటీలో ఉన్నానని నా గ్యాస్ పొయ్యి గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఓటర్లను అభ్యర్ధించారు.ఈ సందర్భంగా పెద్దినేని శాంత మాట్లాడుతూ బయ్యారం మండల కేంద్రంతో పాటు,కట్టుగూడెం గ్రామంలో 14వ వార్డు విస్తరించి ఉన్నందున గ్రామాలలో అభివృద్ధి జరగాలంటే అందరూ కలిసికట్టుగా గ్యాస్ పొయ్యి గుర్తుపై ఓటు వేసి నాకు అవకాశం ఇవ్వాలి అని ఓటర్లను కోరారు.

## ప్రచారాన్ని ప్రారంభించిన స్వతంత్ర అభ్యర్థి,లక్కీరెడ్డినాగలక్ష్మి



**వైరా/డిసెంబర్7(జర్నలిస్ట్ వార్త):** గరికపాడుగ్రామపంచాయతీ బిఆర్ఎస్, కాంగ్రెస్ రెబల్ సర్పంచ్ అభ్యర్థి నాగలక్ష్మి గుర్తు కత్తెర గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ప్రచారాన్ని ప్రారంభించారు. ఆదివారం గరికపాడు వార్డు పలు దుకాణాల్లో పనిచేస్తున్న వారిని కలిసి తనకు మద్దతు తెలియజేయాలని ప్రచారం చేపట్టారు. అదేవిధంగా పంచాయతిలో వార్డుల అభ్యర్ధులను . స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థిస్తున్నారు.



# ప్రైవేట్ పాఠశాలల సంఘ నూతన కార్యవర్గం.

### డివిజన్ అధ్యక్షులుగా మరోసారి పసుపులేటి.



**సత్తుపల్లి/డిసెంబర్7(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల సంఘం సత్తుపల్లి డివిజన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం స్వామి వివేకానంద హ్యూమన్ ఎక్సలెన్సీ భవనం లో జరిగింది. డివిజన్ అధ్యక్షులుగా పసుపులేటి నాగేశ్వరరావు (విశ్వశాంతి విద్యాలయం) మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పాలకొల్లు శ్రీనివాసరావు (శాంతినికేతన్ స్కూల్), గొబ్బూరి నాగరాజు (శ్రీ సత్య సాయి విద్యానికేతన్), కార్యదర్శిగా ఈశ్వర్ (లక్ష్యా స్కూల్), కోశాధికారిగా చీకటి శ్రీనివాసరావు (గీతాంజలి స్కూల్), సంయుక్త కార్యదర్శులుగా ఎదుళ్ల మురళీకృష్ణ ( చైతన్య స్కూల్), జుజ్జురి చెన్నారావు ( సరస్వతి స్కూల్), గౌరవ అధ్యక్షులుగా లక్కినేని ప్రసాద్ ( ప్రతిభా స్కూల్),గౌరవ సలహాదారులుగా మందపాటి ప్రభాకర్ రెడ్డి ( కేపిఆర్ గౌతమ్ మోడల్ స్కూల్), కృష్ణారావు ( సెంచరీ స్కూల్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘ జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు, రాష్ట్ర బాధ్యులు ఇస్మాయిల్, లక్కినేని ప్రసాద్ ఎన్నిక నిర్వహించారు. సత్తుపల్లి, వేంసూరు ,పెనుబల్లి, కల్లూరు మండలాలకు చెందిన విద్యాసంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

# 40 క్వింటాలు రేషన్ బియ్యం పట్టుకున్న ఏసీ పి



**తల్లాడ/డిసెంబర్7(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలోని పాత మిట్టపల్లి గ్రామంలో అక్రమంగా నిలువ ఉంచిన 40 కింటాన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు టార్స్ ఫోర్స్ ఏసిపి సత్యనారాయణ తెలిపారు విశ్వసనీయ సమాచారం మేరకు సుమారు 1, 36,600 విలువగల బియ్యాన్ని నిలువ ఉంచారు మీర్జా గిలాని వేగును పదవుల్లోకి తీసుకున్నట్లు వారు తెలిపారు ఈ కేసులో మరో నిందితుడు ముసరఫ్ పరారీలో ఉన్నట్లు ఏసిపి పేర్కొన్నారు.

# బాల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి


### స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి షేక్ లతీఫ్



**వైరా/డిసెంబర్7(జర్నలిస్ట్ వార్త):** బాల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి షేక్ లతీఫ్ అన్నారు. ఆదివారం స్వతంత్ర సర్పంచ్అభ్యర్థి షేక్ లతీఫ్ బాల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైరా మండలం సిరిపురం కేజీ గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేస్తునాని తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా,ప్రజల సేవకు, మీ, షేక్, లతీఫ్ , గత ఆరు సంవత్సరముల నుండి , గర్భిణీ స్త్రీలకు ఉచిత సర్వీస్ అందిస్తూ, పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సమయంలో ఉచిత సర్వీస్ అందిస్తూ వైరా మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు , వేసవికాలంలో చలివేంద్రాన్ని, ఏర్పాటు చేస్తూ, వేసి గెలిపించాలని తెలిపారు.

# గ్రామ గ్రామాన బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలి

### .మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



**స్టేషన్ ఘన్ పూర్/డిసెంబర్ 7(జర్నలిస్ట్ వార్త ):** సర్పంచ్ ఎన్నికల్లో చిల్పూర్ మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులతోపాటు వార్డుల అభ్య ర్థులను అత్యధికమెజార్టీతో గెలిపించుకుని బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సర్పంచ్ ఎన్నికల ప్రచారంలోభాగంగా చిల్పూర్ మండలంలోని కిష్టాజీగూడెం, ఫతేపూర్,లింగంపల్లి, శ్రీపతిపల్లి, కొండా పూర్, చిల్పూర్, వెంకటేశ్వరపల్లి, రాజవరం, చిన్నపెం డ్యాల గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కార్యకర్తలను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడుతూ గ్రామాలలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నా రు.ఇచ్చిన హామీలుకూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చ లేకపోయిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు.ఈకార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీమండల ఇంచార్జ్ మాలోతు రమేష్ నాయక్,సర్పంచ్ అభ్యర్థులు,మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, యువ కులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





### ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికలు

# అధికార పార్టీకి అధికార పార్టీతోనే పోరు!

### నేతృత్వ లోపమేనా? వర్గపోరేనా?


### ప్రజల్లో చర్చనీయాంశంగా మారిన కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలు



**ఖమ్మంబ్యూరో/డిసెంబర్7 (జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికలు ఈసారి ఆచార, ప్రమాణాలకు విరుద్ధంగా రాజకీయ వాతావరణాన్ని మార్చివేశాయి. అధికార కాంగ్రెస్ పార్టీలోనే తిరుగుబాటుదారులు రెక్కలువిప్పడంతో, 'కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీతోనే పోటీ' అనే వ్యాఖ్యలు ప్రజల్లో వినిపిస్తూ రాజకీయంగా ఆసక్తికర చర్చకు దారితీస్తున్నాయి.పార్టీ నేతృత్వం బలహీనత కారణంగానే ఈ పరిస్థితి ఉద్భవించిందని కొంతమంది విశ్లేషించగా, మరికొందరు కాంగ్రెస్‌లో నెలకొన్న వర్గపోరు, లోతైన విభేదాలు ఈ స్థాయికి చేరేశాయని అంటున్నారు.జిల్లాలో మొత్తం మీద ఇదే పరిస్థితి నెలకొనడం గమనార్హం. మూడు కీలక మంత్రులు ఉన్నా కూడా పార్టీ అంతర్గత విభేదాలను కట్టడి చేయలేకపోవడం ప్రజల్లో ఎద్దేవాకు గురవుతోంది. "ముగ్గురు మంత్రులు ఉన్నా ఇదే పరిస్థితి అయితే నాయకత్వం ఎక్కడ?" అంటూ ఓటర్లు ప్రశ్నిస్తున్నారు.సత్తుపల్లి నియోజకవర్గంలో పరిస్థితి మరింత రసవత్తరంగా మారింది. స్థానిక అధికార పార్టీ ప్రధాన నాయకుడి ఆధ్వర్యంలో ఎన్నికల వ్యూహాలు నడుస్తున్నప్పటికీ, అదే ప్రాంతానికి చెందిన మరో కీలక రాష్ట్ర నాయకుడు తన అనుచరులను రెబల్స్‌గా రంగంలోకి దించడంతో పోటీ తీవ్ర ప్రతిష్ఠాత్మకంగా మారిపోయింది. ఇద్దరు పెద్ద నాయకుల ప్రభావం ఒకే నియోజకవర్గంలో తాకడంతో, గ్రామీణ స్థాయి రాజకీయాల్లో పెనువ్యవస్థాంతరం చోటుచేసుకుంటోందనే ప్రచారం జోరుగా సాగుతోంది.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత శాంతి నెలకొనే అవకాశాలేమీ కనిపించకపోగా, పంచాయతీ ఎన్నికల ఫలితాలు పార్టీలో భవిష్యత్ శక్తి సమీకరణాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**నోట్ :** ఇక టిఆర్ఎస్‌మాత్రం కొన్ని చోట్ల అధికార కాంగ్రెస్ కి సపోర్ట్ చెయ్యగా మరి కొంతమంది టిఆర్ఎస్ నాయకులు రెబల్ అభ్యర్థులకు సపోర్ట్ చేయడం వింతగా ఉందని ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు.

# ప్రచార పోరు వాట్సాప్ ప్రచారం జోరు.



**సత్తుపల్లి/డిసెంబర్7(జర్నలిస్ట్ వార్త):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1042 పంచాయితీ లలో మూడు విడతల (డిసెంబర్ 11,14,17) ఎన్నికలు ప్రచారం ఊపందుకుంది. గుర్తులు కేటాయించిన తొలి, మరియూ రెండో విడత అభ్యర్థులు ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. రాత్రి వేళల్లో ఆర్థిక హామీలతో మంతనాలు జరుపుతున్నారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, తమ కేడర్ ను, ఎంఎల్ఏ లను, కీలక నేతలను రంగం లోకి దించి ప్రచారం చేయడం తో పల్లెపోరు మరింత హీటెక్కింది.

**ప్రచార పోరు, వాట్సాప్ ప్రచారం జోరు.:** గ్రామ పంచాయితీ ఎన్నికల ప్రచారం పల్లెటూరు లో జోరు గా ఉంది. ఎవరి నోట విన్న ఓట్ల ముచ్చటే, వాతావరణం పండుగ తలపిస్తుంది. ఇతర ప్రాంతాలలో ఉన్న వారిని రప్పించడకోసం నానా తిప్పలు పాట్లు పడుతున్నారు అభ్యర్థులు. వారం రోజులు ప్రచార సమయం ఉండటం తో,అభ్యర్థులు ఓటర్లను నేరుగా కలవడం తో పాటు డిజిటల్ ప్రచారాన్ని ప్రారంభించారు. సర్పంచ్, వార్డు సభ్యుల తో ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ లను క్రియేట్ చేసి తమ గుర్తులను, ఫోటో లతో పాటు తమ హామీలు, గతం లో చేసిన పనులు, గెలిపిస్తే చేయబోయే అభివృద్ధి , భవిష్యత్ కార్యాచరణ వంటివి సందేశాల రూపం లో పంపుతూ గెలుపు కోసం పొటా పోటీ ప్రచారాలు చేస్తున్నారు. అంతేకాక తమ గుర్తులు మర్చిపోకుండా నిత్యం సందేశాలు పంపుతూ ప్రచారం కొనసాగిస్తున్నారు.

# ధర్మసాగర్ యువకుడి విషాద మరణం

### ద్విచక్ర వాహనం అదుపుతప్పి కల్వర్టులో పడిన ఘటన



**ధర్మసాగర్/డిసెంబర్ 7 (జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ గ్రామానికి చెందిన లాగ రాజయ్య కుమారుడు యోగేశ్వర్ (ముదిరాజ్) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. ఫిర్యాదుదారు రాజయ్య పోలీసులకు ఇచ్చిన వివరాల ప్రకారంయోగేశ్వర్ తన స్నేహితుడు నిఖిల్‌తో కలిసి నిన్న అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో ద్విచక్ర వాహనం పై ధర్మసాగర్ నుంచి హనుమకొండ వైపు బయలుదేరాడు. ఉనికి చర్ల గ్రామం దాటిన తరువాత వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనున్న కల్వర్టులో పడిపోయింది. ఈ ప్రమాదంలో యోగేశ్వర్ సంఘటనా స్థలంలోనే మృతి చెందగా, నిఖిల్‌కు గాయాలు అయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న ధర్మసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ధర్మసాగర్ మేజర్ గ్రామంలో యువతకు మర్రిపెల్లి అనిత పిలుపు

### నిజాయితీ నాయకత్వంతో గ్రామాభివృద్ధి సాధ్యమేనని సందేశం



**ధర్మసాగర్/ డిసెంబర్7 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం కేంద్రం యువత మేల్కొని, డబ్బుకు లోబడకుండా నిజాయితీ కోసం ఓటు వేయాలని ధర్మసాగర్ మండల కేంద్ర మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మర్రిపెల్లి అనిత గ్రామస్థులకు పిలుపునిచ్చారు. శనివారం ఆమె ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తూ ప్రజలతో మాట్లాడారు. అభివృద్ధికి అంకితభావంతో పనిచేసే నాయకత్వం అవసరమని, గ్రామం ముందుకు సాగాలంటే యువతే మార్పుకు దారి చూపాలని అనిత పేర్కొన్నారు.గ్రామంలో పారదర్శక పాలన, మహిళా శక్తీకరణ, యువతకు ఉపాధి అవకాశాలు, శు ద్ధి నీరు, డ్రైనేజీ, రోడ్ల విస్తరణ, పాఠశాలల అభివృద్ధి, ఆరోగ్య సదుపాయాల మెరుగుదల తమ ప్రాధాన్యతలని ఆమె వెల్లడించారు.డబ్బులు పంచే రాజకీయాలకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందని, గ్రామస్థుల నమ్మకమే తన బలం అంటూ అనిత తెలిపారు.తన విజయం వ్యక్తిగతం కాదని, గ్రామాభివృద్ధికి వంతు చేకూర్చే బాధ్యతగా భావిస్తున్నానని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు.టూత్‌పేస్ట్ గుర్తుపై ఓటు వేసి, ధర్మసాగర్ మేజర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఇవ్వాలని మర్రిపెల్లి అనిత గ్రామస్తులను కోరారు.ప్రచారంలో మహిళలు, యువత, వృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొని అనితకు మద్దతు తెలిపారు.

# గెలిపిస్తే రుణం తీర్చుకుంటా.

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గొడ్ల. కిసింది.



**తల్లాడ/డిసెంబర్7(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలో అన్నారుగూడెం గ్రామం కాంగ్రెస్ నాయకులు దయతోనే రాజకీయంగా అడుగులు వేశానని. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమై తెలంగాణ రాష్ట్ర నాయకులు మట్ట దయానంద్, ఆశీస్సులతోనే అన్నారుగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థిగా పోటీలో ఉన్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక రెండేళ్ల కాలంలోనే ఎమ్మెల్యే మట్ట రాగమయి, సహకారంతో గ్రామంలో ఎన్నో కార్యక్రమాలు చేశారని. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆర్ గ్యారంటీల పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, మహాలక్ష్మి ,ఇందిరమ్మ చీర ల పంపిణీ లబ్ధిదారులకు అందాయని తెలియపరిచారు. అలాగే గ్రామంలో ఎస్సీ బీసీ కాలనీలో స్మశాన వాటికలకు సీసీ రోడ్లు డ్రైనేజీ సమస్య పలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్ ఆశీస్సులతోనే అన్నారుగూడెం గ్రామ పంచాయతీ గ్రామ నాయకుల సహకారంతో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు పూర్తి చేసి కృషి చేస్తానని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అండదండలతో పోటీకి దిగుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమై దయానంద్ దయ ఉన్నంతవరకు స్థానిక ప్రజలు చేయూతనిస్తారని




.ఆదరించి గ్రామ సర్పంచిగా గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ గ్రామ సర్పంచ్ మమత, సొసైటీ డైరెక్టర్ గోవింద శ్రీనివాసరావు, తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీ జోసెఫ్, దుగ్గినేని గోపయ్య, వేణు, చిన్నబ్బాయి, కాటయ్య, తదితరులు హాజరయ్యారు.



## తల్లాడ కాంగ్రెస్ అభ్యర్థి దగ్గుల రఘుపతి రెడ్డికి పాస్టర్ల ప్రత్యేక ప్రార్థనలు

**తల్లాడ/డిసెంబర్ 7 (జర్నలిస్టు వార్త):** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దగ్గుల రఘుపతి రెడ్డి విజయమే లక్ష్యంగా ఆదివారం స్థానిక సృష్టికర్త ఏసు క్రీస్తు రాజసువార్త మినిస్ట్రీ మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు పరంజ్యో??, అజయ్ బాబు, కన్నబాబు పాల్గొని రఘుపతి రెడ్డికి ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా అభ్యర్థి రఘుపతి రెడ్డి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మట్టరాగమయి దయానంద్ దిశానిర్దేశంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికి పలు కీలక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ రూ.500కు అందించడం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబానికి చేయూతనిస్తున్నామని తెలిపారు. తల్లాడ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాను, ప్రజల ఆశీర్వాదంతో గెలిచి గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని, తమ విలువైన ఓటు తనకు ఇవ్వాలని కోరారు.




## వంద పడకల ఆస్పత్రి తరలింపుపై

# వర్ధన్నపేటలో తీవ్ర ఆందోళన

**ఎమ్మెల్యే నాగరాజు మాట మార్పుపై ప్రజల్లో ఆగ్రహం -తరలింపు ప్రక్రియను వెంటనే నిలిపేయాలని డిమాండ్**







**వర్ధన్నపేట/డిసెంబర్ 7(జర్నలిస్ట్ వార్త):**
వర్ధన్నపేట పట్టణంలో వంద పడకల ఆస్పత్రి తరలింపు వివాదం ఊపందుకుంది. "ఆస్పత్రి తరలించబోమని వర్ధన్నపేటలోనే నిర్మిస్తాం" అని ఇటీవలే ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే నాగరాజు, శనివారం పంచాయతీ ఎన్నికల ప్రచారంలో ఉప్పరపల్లి క్రాస్ రోడ్డులోనే వంద పడకల ఆస్పత్రి కడతాం అని చెప్పడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐదు రోజుల వ్యవధిలోనే ఎమ్మెల్యే మాట మార్చడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. ప్రస్తుతం 30 పడకలతో పాత బ్లాకుల్లో పనిచేస్తున్న ఆస్పత్రిని 100 పడకలకు అప్‌గ్రేడ్ చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఇలాంటి పరిస్థితుల్లో వంద పడకల ఆస్పత్రిని వర్ధన్నపేట నుంచి తరలించడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆస్పత్రి తరలింపు చర్యలను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తున్నారు.

**ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు...**
"పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యేంతవరకు చూస్తాం%ొ% 12వ తేదీ నుంచి ధర్నాలు, రాస్తారోకోలు, నిరాహార దీక్షలు చేసినా ఆస్పత్రిని వర్ధన్నపేటలోనే కాపాడుకుంటాంమని అన్నారు.

**2023లోనే వంద పడకల ఆస్పత్రికి శంకుస్థాపన**
**జి.ఓ.ఆర్టీ 445 ద్వారా రూ. 26 కోట్లు మంజూరు**
2023లో బీఆర్ఎస్ హయాంలో వర్ధన్నపేటలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పటి ఎమ్మెల్యే ఆరూరి రమేష్, మంత్రి హరీష్ రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
ఇప్పుడున్న భూమి, పాత లైబ్రరీ స్థలాన్ని కలిపి కొత్త బ్లాకుల నిర్మాణాన్ని ప్లాన్ చేశారు. జి.ఓ. ఆర్టీ 445 ఆధారంగా రూ. 26 కోట్ల పరిపాలనా అనుమతులు కూడా ఇచ్చారు. అయితే, రెండేళ్లుగా పనులు నత్తనడకన సాగుతుండగా, ఇప్పుడు "ఆస్పత్రిని ఉప్పరపల్లికి తరలిస్తారు" అనే మాటలతో ప్రజలు మరింత ఆందోళన చెందుతున్నారు.

**నిజాం కాలం నుంచి సేవలందిస్తున్న 125 ఏళ్ల చరిత్ర**
1896లో నిజాం పరిపాలనలో వర్ధన్నపేటను తాలూకాగా గుర్తించి ఇక్కడ మెడికల్ డిస్పెన్సరీ ఏర్పాటు చేశారు. 1897లో పోస్టుమార్టం సెంటర్, 1934లో శాశ్వత బిల్డింగ్, 1961లో పురుషుల వార్డు, 1966-67లో ఫ్యామిలీ ప్లానింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి.
అప్పుడు వర్ధన్నపేట తాలూకాకు 92 గ్రామాల ప్రజలు ఈ ఆస్పత్రిపై ఆధారపడ్డారు.
కొత్త భవనాలతో 30 పడకల హాస్పిటల్‌గా కొనసాగుతున్న ఈ ఆస్పత్రిని వంద పడకలకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు మాత్రం తరలింపుపై ఆలోచించడం ప్రజలను మనోవేదనకు గురిచేస్తోంది.

**మాకు జరిగేది అన్యాయం**
**ఆస్పత్రిని తరలించొద్దు..**
**-వర్ధన్నపేట ప్రజల ఒకే మాట**
"స్కూళ్లు, యార్డులు అన్నీ బయట పెట్టారు%ొ% కనీసం ఆస్పత్రిని తరలించొద్దు. ఇక్కడి నుంచే అభివృద్ధి ప్రారంభం కావాలి" ప్రజలు భావోద్వేగంగా, ఆగ్రహంగా ఉన్న ఈ తరలింపు వివాదం రాబోయే రోజుల్లో మరింత పెద్ద ఉద్యమాన్ని రేపే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు.

## రాఘవపూర్ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తా

**... స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**స్టేషన్ ఘన్ పూర్/డిసెంబర్ 7(జర్నలిస్ట్ వార్త) :** రాఘవపూర్ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవ పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగుల మహేశ్వర్ రెడ్డి ని గెలిపించాని కోరుతూ నిర్వ హించిన ఎన్నికలప్రచారంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని మాట్లాడుతూ 29కోట్లతో గండి రామారం రిజర్వాయర్ నుండి కెనాల్ నిర్మాణం పూర్తి చేసి రాఘ వపూర్ బనాజీ చెరువు, ఊర చెరువు నింపి మత్తడి పోయించి పంట పొలాలకు సాగు నీరు అందించినట్లు తెలిపారు. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో రాఘ వపూర్ లో ఎస్సి కాలనీ, బిసి కాలనీ లను ఏర్పాటు చేసి 170ఇల్లు ఇచ్చినట్లు తెలిపారు. రాఘవపూర్ గ్రామంలో అభివృద్ధి జరిగింది అంటే కడియం శ్రీహరి ద్వారానే జరిగిందని అన్నారు. ఇంకా చేయాల్సిన అభివృద్ధి చాలా ఉందని ఆ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంగుల మహేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నేను నీతి నిజాయితీతో పని చేస్తానని తెలిపారు. రాఘవా పూర్ లో ఎస్సి కాలనీమీదుగా మీదికొండ వరకు బిటీ రోడ్డు కావాలన్న, సర్వీస్ రోడ్డు కావాలన్నా, సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్లు, ఇందిరమ్మ ఇల్లు కావాలన్నా కాంగ్రె స్ పార్టీ బలపరిచిన గంగుల మహేశ్వర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి,వార్డు అభ్యర్థులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గ్లోబల్ సమ్మిట్‌ను స్వాగతిస్తున్నాం : బిజెపి చీఫ్

హైదరాబాద్: గ్లోబల్ సమ్మిట్ పేరిట ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన స్వాగతిస్తు న్నామని బిజెపి చీఫ్ ఎన్.రామచంద్రరావు అన్నారు. సోమవారం గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని, తెలంగాణ అన్ని విధాలా అభివృద్ధి చెందాలని బిజెపి పార్టీ ఆకాంక్షిస్తుందని వెల్లడించారు. వికసిత్ భారత్ - 2047 లక్ష్యంగా మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అన్ని రాష్ట్రాలు సమగ్రాభివృద్ధి అయ్యేందుకు అవసరమైన ప్రణాళికలను కేంద్రం రూపొం దిస్తుందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తోందన్నారు.

# గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం

**హాజరుకానున్న 44కుపైగా దేశాల ప్రతినిధులు**
**పెట్టుబడులకు ఆహ్వానం, ప్రభుత్వ సహకారంపై చర్చ**
**మధ్యాహ్నం సదస్సును ప్రారంభించనున్న గవర్నర్**

**హైదరాబాద్ డిసెంబర్ 7(జర్నలిస్ట్ వార్త)**
తెలంగాణలో ఉన్న అపార అవకాశాలను వివరించి పెట్టుబడులను ఆకర్షించటం, యువతకు ఉపాధి కల్పించటమే లక్ష్యంగా రెండు రోజుల గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధమైంది. ఇందుకోసం భారత్ ఫ్యూచర్ సిటీలో అత్యంత అద్భుత ఏర్పాట్లను పూర్తిచేసింది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 44కుపైగా దేశాల నుంచి 154 మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరుకానున్నారు. విశ్వవా ప్తంగా పేరెన్నిక గల కంపెనీల నుంచి యాజ మాన్య ప్రతినిధుల బృందాలు ఈ సమ్మిట్‌లో పాల్గొనబోతు న్నాయి. అమెరికా నుంచే 46 మంది వివిధ కంపెనీల ప్రతినిధులు తరలిరానున్నారు. సోమవారం మధ్యాహ్నం ఒకటిన్నరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ లాంఛనంగా ప్రారంభించనున్నారు. ప్రారంభసభకు రెండువేల మంది దేశ, విదేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. సమ్మిట్‌లో వివిధ అంశాలపై నోబెల్ బహుమతి గ్రహీత అభిజిత్ బెనర్జీ, ట్రంప్ మీడియా-టెక్నాలజీ గ్రూప్ సీఈఓ ఎరిక్ స్వైడర్, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సీఈవో జెరెమీ జుర్గెన్స్, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, బయోకాన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్-షా, తదితరు లు ప్రసంగించనున్నారు. మధ్యాహ్నం రెండున్నర గంటలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. తెలంగాణలో ప్రజాపాలన, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వం వైపు నుంచి అందించే సహకారం, విజన్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలు, భారత్ ఫ్యూచర్ సిటీపై ముఖ్యమంత్రి అతిథులకు వివరిస్తారు. రెండు రోజుల్లో మొత్తం 27 అంశాలపై సెషన్లు జరుగుతాయి. ఇందుకు వీలుగా సెమినార్ హాళ్లను అధికారులు సిద్ధం చేశారు. గ్లోబల్ సమ్మిట్‌కు వచ్చే అంతర్జాతీయ, దేశీయ అతిథులు, పెట్టుబడిదారులకు తెలంగాణతో పాటు హైదరాబాద్ ప్రత్యేకతలు తెలిసేలా ప్రచార సామాగ్రిని సిద్ధంచేశారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలో వేదిక వరకు వివిధ రూపాల్లో వీటి ప్రదర్శన ఉంటుంది. అలాగే హైదరాబాద్ వ్యాప్తంగా అత్యాధునిక టెక్నాలజీతో ప్రత్యేకంగా ప్రచార ఏర్పాట్లు జరిగాయి. లైటింగ్ ప్రొజెక్షన్, త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్, ఎయిర్ పోర్టు అప్రోచ్ రోడ్‌లో ఎల్ఈడీ స్క్రీన్‌ల ద్వారా విభిన్న ప్రదర్శనలు ఉంటాయి. సబ్జెక్టులపై చర్చల తర్వాత ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి సంగీత కచేరి అతిథులను అలరించనుంది. అలాగే తెలంగాణ ప్రత్యేక నృత్య రూపాలైన కొమ్ము కోయ, బంజారా, కోలాటం, గుస్సాడీ, ఒగ్గుడోలు, పేరిణి నాట్యం, బోనాల ప్రదర్శనతో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుంది. మరోవైపు నాగార్జున సాగర్ దగ్గర ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద వారసత్వ బౌద్ధ థీమ్ పార్కు అయిన బుద్ధవనం పర్యటనకు దౌత్య బృందం వెళ్లేలా టూరిజం శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సదస్సు జరిగే రెండు రోజుల పాటు హాజరైన అందరి కీ పసందైన హైదరాబాదీ బిర్యానీతో పాటు, తెలంగాణ ప్రసిద్ధ వంటకా లతో భోజనాలను అందించేందుకు వంటశాలలు సిద్ధమయ్యాయి. ఇక అతిథులను తెలంగాణ పర్యటన ఎప్పటికీ గుర్తుండి పోయేలా గ్లోబల్ సమ్మిట్ డెలిగేటకు ప్రత్యేక సావనీర్లకు కూడిన బహుమతిని ప్రభుత్వం తరపున అందించనున్నా రు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లోగో పాటు, పోచంపల్లి ఇక్కత్‌శాలువా, చేర్యాల కళాకృతులు, హైదరాబాదీ అత్తర్, ముత్యాలతో కూడిన నగలను ఈ సావనీర్‌లో పొందుపరుస్తారు. అలాగే తెలంగాణకే ప్రత్యేకమైన వంటలైన ఇప్ప పువ్వు లడ్డు, సకినాలు, చెక్కలు, బాదం కీ జాలి, నువ్వుల ఉండలు, మక్క పేలా లతో కూడిన మరో ప్రత్యేక బాస్కెట్‌ను కూడా అతిథులకు అందించనున్నారు.






# బ్యాట్ గుర్తుకు అఖండ మద్దతు

## సునీత-మహేందర్ విజయం ఖాయం

### -మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి












**వర్ధన్నపేట/డిసెంబర్ 7 (జర్నలిస్ట్ వార్త):** నల్లబెల్లి గ్రామంలో బ్యాట్ గుర్తుపై పోటీ చేస్తున్న బిర్రు సునీత మహేందర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి పిలుపునిచ్చారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు దాటినా ప్రజలకు కనపడే అభివృద్ధి ఏదీ జరగలేదని విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నల్లబెల్లిలో గ్రామపంచాయతీ భవనం, స్మశాన వాటిక, రైతు వేదిక, వీధివీధి సిసి రోడ్లు వంటి పలు పనులు జరిగాయని గుర్తు చేశారు.

రైతుబంధు, రైతు భీమా, ఆరోగ్యశ్రీ, కళ్యాణలక్ష్మి, కెసిఆర్ కిట్, హాస్టళ్లలో సన్నబియ్యం ఇలాంటి అనేక సంక్షేమ పథకాలతో గ్రామీణ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పించడం, వడ్లు కొనుగోలు చేయించడం అన్నీ కేసీఆర్ పాలనలోనేగాని అమలులోకి తీసుకు వచ్చారాని గుర్తు చేశారు. ఇక కాంగ్రెస్ పాలనలో ఎలాంటి ఉపశమనం లేదని మండిపడ్డారు. నల్లబెల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేది సునీత%-%మహేందర్ జంటేనని ప్రజలకు వివరించారు. రెండు మార్లు సర్పంచ్ పదవికి పోటీ చేసి ఓడిపోయినా, గ్రామాభివృద్ధి పట్ల మహేందర్ చూపిన కృషిని గ్రామస్తులు గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. బ్యాట్ గుర్తు పై ఓటువేసి అధిక మెజారిటీ గెలిపించాలని కోరారు.

### పేదింటి మహిళను ప్రేమ చూపండి

**-సర్పంచ్ అభ్యర్థి సునీత మహేందర్**

ఎస్సీ మహిళా రిజర్వేషన్ వచ్చిన ఈసారి ప్రజల బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని సునీత తెలిపారు. డబ్బున్న అభ్యర్థులు అంగు ఆర్భాటాలతో ప్రచారం చేస్తుంటారు.కానీ నాకు ఉన్నది ప్రజల ప్రేమాభిమానాలు మాత్రమే అని ఆమె భావోద్వేగంగా చెప్పి బ్యాట్ గుర్తు పై ఓటు వేయమని వేడుకున్నారు.

### ఒక్క ఛాన్స్ ప్లీజ్

**బిర్రు మహేందర్**

"రెండు మార్లు ఓడిపోయాను ఈసారి ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని బిర్రు మహేందర్ గ్రామంలో ప్రచారం చేస్తున్నారు. గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా 100 రోజుల పని చేపించిన సమయంలో ప్రజలకు తమ వంతు సేవ అందించినట్లు గుర్తు చేశారు. తర్వాత మహిళా సంఘం సిఏ గా మహిళలకు సేవలు అందించిన విషయాన్ని తెలిపారు. గ్రామ ప్రజలకు సేవలు అందించిన విషయంలో ఎలాంటి కరప్షన్, కు తావు ఈవ్వలేదని తన ప్రవర్తనలో చెడు అభిప్రాయాలు కానీ బేధాభిప్రాయాలు కానీ చూపలేదని గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు గ్రామానికి ఆర్టీసీ బస్సు రాకపోవడంతో గ్రామస్థులతో కలిసి పోరాడి నేరుగా గ్రామానికి బస్సు తెప్పించిన ఘటనను ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. ప్రచారంలో ప్రతి ఇంటిలో మహేందర్ చేసిన సేవలు నెమరేసుకుంటూ బ్యాట్ గుర్తుకు ఓటు వేస్తామని ప్రజలు హామీ ఇస్తున్నట్లు గ్రామంలో చర్చనీయాంశమైంది.

### సునీత-మహేందర్ గెలుపు ఖాయం

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు టిఆర్ఎస్, బిజెపి, ఎంఎస్పి కీలక నాయకులు ప్రచారంలో పాల్గొనడంతో గ్రామంలో బ్యాట్ గుర్తుకు గాలి గాలి మద్దతు ఏర్పడింది."కేవలం ఎన్నికల సమయంలో కనిపించే నాయకులను నమ్మొద్దు %అపదలో నిలిచే నాయకుడికి ఓటు వేసి గెలిపించండి"అని తెలిపారు. మాయమాటలతో గద్దెక్కిన కాంగ్రెస్ పార్టీ కి పంచాయతీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని తెలిపారు. చిన్న హామీలు నెరవేర్చటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందన్నారు.మాజీ ప్రజాప్రతినిధుల పిలుపుతో సునీత%-%మహేందర్ కోసం ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. సునీత మహేందర్ సర్పంచ్ గా విజయం ఖాయమైందని గ్రామంలో చర్చ కొనసాగుతుంది







